క్లుప్తంగా

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

మధిర: మధిర రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్ధినేనిగూడెం గ్రామంలో రైతులకు విద్యుత్ వినియోగించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్ మైథిలి, ఎస్ఎల్ఐ పరిమి సత్యనారాయణ, ఏఎల్ఎంలు బాబు సాహెబ్, నాగరాజు, కృష్ణ మరియు సూరంశెట్టి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ కేంద్రం పరిశీలన



తల్లాడ: డేటా ఎంట్రీను పరిశీలిస్తున్న ఆర్డీఓ రాజేందర్‌గౌడ్

తల్లాడ/ముదిగొండ: తల్లాడ మండలంలోని తహసీల్‌లోని కులగణన సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కేంద్రాన్ని కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్, ముదిగొండ మండలపరిషత్ కార్యాలయంలో.. తహసీల్దార్ సునీత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వనజ, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఆర్ఐలు భాస్కర్, మొయినుద్దీన్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

సొసైటీ సభ్యులకు రుణాలు అందజేత

కొణిజర్ల: మండల కేంద్రం కొణిజర్లలోని గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నూతనంగా సభ్యులుగా చేరిన 46 మంది రైతులకు సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి సత్యనారాయణ(రవి), ఉపాధ్యక్షుడు నెల్లూరి రమేష్‌లు నూతన రుణాల చెక్కులు అందించారు. రైతులకు మొత్తం రూ. 29.40 లక్షలు రుణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు రాంపూడి సత్యనాగేంద్ర, సంక్రాంతి నరసయ్య, డీసీసీబీ మేనేజర్ అనూష, సూపర్‌వైజర్ అలేఖ్య, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.


ఇసుక రవాణా ప్రారంభం

మధిర: కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి నక్కలగురుబు రేవు నుంచి ఇసుక రవాణా ప్రారంభమైంది. గనుల శాఖ ఏడీ, మధిర తహసీల్దార్, ఎంపీడీఓ, మధిర రూరల్ ఎస్‌హెచ్ఓ, మధిర ఏపీఎం ఆధ్వర్యంలో నక్కలగురుబు ఈశ్వర్ మహిళా గ్రామసమాఖ్య గ్రూపు ఇసుక రవాణాను చేపట్టింది. ఇందుకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు సోమవారం కలెక్టర్ విడుదల చేయనున్నారు.

ఇసుక రీచ్‌ను పరిశీలించిన అధికారులు

మధిర: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గంలో ఇసుక పంపిణీకి మార్గం సుగమమైంది. శుక్రవారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో వైరా నదిలో ఇసుక రీచ్‌ను తహసీల్దార్ రాంబాబుతోపాటు మైనింగ్, పోలీస్ అధికారులు స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఇసుక రేవును పరిశీలించిన వారిలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, పీఈటీ

కారేపల్లి: జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ –19 విభాగం వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు కారేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కె.ప్రేమ్‌కుమార్, ఎస్.సాత్విక, బి.పల్లవి, భరత్ ప్రతిభ కనబర్చగా జాతీయ స్థాయికి ఎంపిక చేశారని వెల్లడించారు. వీరితో పాటు కె.నిక్షిత, ఎం.అనిల్‌కుమార్, ఎం.రాకేష్, ఉదయ్‌కుమార్, నూతన్‌కుమార్, పీఎస్.స్పందన, పి.పుష్పసాయి, బి.ఇందు, భార్గవి, వై.నవ్యశ్రీ రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు పీటీ మూసా, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

పౌర రక్షణ తరగతులు ప్రారంభం

తల్లాడ: మండలంలోని పినపాక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శుక్రవారం బాలికల పౌర రక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కరాటే బ్లాక్‌బ బల్ట్ గ్రహీత, అకాడమీ ట్రైనర్ ఎం.బాబు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ తరగతులు 3 నెలల పాటు కొనసాగుతాయని ఆ పాఠశాల హెచ్ఎం పి.నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వైరాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు



నల్లా వద్ద ప్లేట్లు కడుగుతున్న విద్యార్థులు

పర్యవేక్షణ లేని పాఠశాల

- సమాచారం లేకుండా సెలవులో వెళ్లిన హెచ్ఎం
- అటు బోధన, ఇటు మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ కరువు
- విచారణ చేపడతామన్న డీఈఓ

వైరా: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని రాష్ట్రప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. కానీ కొందరు ఉపాధ్యాయులు మాత్రం నిర్లక్ష్యం వీడడంపై లేదనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కలుషితమైన ఘటనలు బయటపడుతున్న ఇక్కడ ఓ పాఠశాల హెచ్ఎంకు అవేమీ పట్టకపోగా, ఎవరికీ సమాచారం ఇవ్వకుండానే సెలవుపై వెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

సర్వేకు వెళ్తున్నట్లుగా చెప్పి..

వైరాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 70 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాల హెచ్ఎం అఫ్జల్‌మియా ఈనెల 27వ తేదీన కులగణన సర్వేకు వెళ్తున్నట్లుపాఠశాలలోని మూమెంట్ రిజిస్టార్‌లో రాశారు. అప్పటి నుండి మూడు రోజుల పాటు సెలవుపై వెళ్లినా ఎవరికి చెప్పలేదని సమాచారం. దీంతో అటు బోధనపైనే కాక మధ్యాహ భోజనంపై పర్యవేక్షణ కరువైంది. రెండు రోజుల క్రితం పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థి తండ్రి స్టడీ సర్టిఫికెట్ కోసం రాగా హెచ్ఎం సెలవులో ఉన్నారన్న విషయం తెలిసింది. దీంతో ఆయన హెచ్ఎంకు ఫోన్ చేయగా పాఠశాల తాళాలు విద్యార్థి తండ్రికే ఇచ్చి పంపించాడు. అంతేకాక సీనియర్ ఉపాధ్యాయులకు తెలియకుండా జూనియర్ ఉపాధ్యాయుడు స్టడీ సర్టిఫికెట్ మంజూరు చేయడం గమనార్హం. అటు తర్వాత పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచికరంగా లేదని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఆందోళన చేశారు. ఈ కారణంగా ఇంటి నుండే కూరలు తెచ్చుకుని తింటున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు.

అపరిశుభ్ర వాతావరణం..

పాఠశాలలో ఎక్కడ చూసినా అపరిశుభ్ర వాతావరణం దర్శనమిస్తుంది. మధ్యాహ్న భోజనం తర్వాత విద్యార్థులు పాఠశాలలో ఉన్న ఒకే నల్లా వద్దే ప్లేట్లు, చేతులు శుభ్రం చేసుకుంటున్నారు. మరోపక్క చేతి బోరు వద్ద బురదతో ఇబ్బంది పడుతున్నారు. కాగా, పాఠశాలలో హెచ్ఎం సెలవులో వెళ్లడం తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మకు వివరణ కోరగా.. పాఠశాలను సందర్శించి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఫుడ్‌పార్క్‌కు పరిశ్రమలు తీసుకొస్తాం..



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: మండలంలోని బుగ్గపాడు ఫుడ్‌పార్క్‌కు పరిశ్రమలు వచ్చేలా చేయడంతో పాటు స్థానికులు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెల్లడించారు. ఫుడ్‌పార్కును శుక్రవారం సందర్శించిన ఆమె ఇప్పటికేనిర్మించిన డ్రైఫూట్ పరిశ్రమ, కార్యాలయ భవనం, గోదాములను పరిశీలించి జోనల్ మేనేజర్ మహేశ్వర్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2008లో దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, జలగం వెంకటరావు మెగా ఫుడ్‌పార్కుకు శంకుస్థాపన చేస్తే, ఆతర్వాత బీఆర్ఎస్ హయంలో ఎలాంటి పనులు జరగలేదన్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి కంపెనీల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేలా కృషి చేస్తామన్నారు. ఆపై స్థానికులు, భూనిర్వాసితులకు ఉద్యోగాలు దక్కేలా చూస్తామని, భూపరిహారం అందని వారి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కాగా, పార్క్ బయట చేస్తున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, దోమ ఆనంద్ బాబు, చల్లగుళ్ల నర్సింహారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, నరేందర్‌రెడ్డి, కీసర రాంబాబు, సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

మెరుగైన పరిహారం ఇవ్వండి..

సత్తుపల్లి మండలం కిష్టారంలో 36ఎకరాల భూమిని సింగరేణి సంస్థ తీసుకున్న నేపథ్యాన రైతుల వినతి మేరకు రూ.35 లక్షల మేర పరిహారం ఇప్పించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కోరారు. ఈసందర్భంగా శుక్రవారం కలెక్టర్‌ను కలిసిన ఆమె ఈ విషయమై చర్చించారు. అలాగే, రేజర్లలో ఇంకా మిగిలిన 50 మందికి పరిహారం ఇప్పించాలని, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్, ఉడతనేని అప్పారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష



వైరా: విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న దృశ్యం



ఏన్కూరు: విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

మధిర/మధిర(చింతకాని)/ వైరా/ ఏన్కూరు/ కొణిజర్ల: మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. మధిరలో పట్టణంలో టీవీఎం పాఠశాలలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ఎంఈఓ వై. ప్రభాకర్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ సుధాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ టెస్ట్ ప్రత్యేక అబ్జర్వర్‌గా మాటూరు ఆంగ్ల ఉపాధ్యాయుడు సంక్రాంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసింది. వైరాలో నిర్వహించిన గణిత పరీక్ష ప్రశ్న పత్రాలను మండల మోడల్ ఆఫీసర్ మాధవరావు ఆవిష్కరించారు. అదే విధంగా ఏన్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగుమీడియం విభాగంలో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించగా.. ఆర్ పృథ్వీ ప్రథమస్థానం, బి.సతీష్ రెడ్డి ద్వితీయ స్థానం సాధించారు. ఇంగ్లీష్ మీడియంలో.. తిమ్మారావుపేట పాఠశాలకు చెందిన ఆర్.వెంకటేశ్ ప్రథమ, జి.గౌతమ్ ద్వితీయ స్థానం సాధించారు. కొణిజర్ల మండలంలో ఇంగ్లీష్ మీడియం నుంచి తుమ్మలపల్లి పాఠశాల విద్యార్థులు పరీక్ష రాయగా.. సీహెచ్.భావన ప్రథమ, రెండో స్థానంలో సింగరాయపాలెం నుంచి ఎం.నాగయశస్విని, తుమ్మల పల్లి నుంచి డి.శ్రీనివాసరావు ఎంపికయ్యారు. తెలుగుమీడియంలో పెద్దమునగాల నుంచి కె.వరణ్‌సాయి, రెండోవస్థానం నుంచి ఎస్‌కే.సనీఫ్ ఎంపియ్యారు. చింతకాని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించగా ఎంఈఓ వి.శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన యమున, ఆశీర్వాద్ కుమార్, వసంత, వేలాద్రికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పరీక్షల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ మధిర మండల యూనిట్ సభ్యులు బుస్సా కోటేశ్వరరావు, ఊట్ల శంకర్ రావు, షేక్ చాంద్ పాషా, అహ్మద్ ఖాన్, ప్రమీల, వివిధ పాఠశాల గణిత ఉపాధ్యాయులు రాంబాబు, వెంకటకృష్ణ, ప్రభాకర్, రామకృష్ణ, సురేష్,ఎం విజయ్ కుమార్, కృష్ణప్రసాద్, సాంబశివరావు, రాజారావు, భీమ్ శంకర్, రామిరెడ్డి, సతీష్, పరీక్షల విభాగం మండల కన్వీనర్ ఖాదర్ టీఎంఎఫ్ అధ్యక్షుడు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సరిత, కోశాధికారి ఉపేంద్రయ్య, ఎంపీడీఓ రమేష్, ప్రధానోపాధ్యాయుడు కూరకుల సైదయ్య, ఫోరం అధ్యక్షులు బ్రహ్మం, కార్యదర్శి నర్సింహారావు, హెచ్ఎంలు శర్మ, హుస్సేన్, రామారావు, శ్రీనివాసరావుతో పాటు హుస్సేన్, మహేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ఏన్కూరు/ముదిగొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య లచ్చిరాం కృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. తక్కువ వేతనంతో కుటుంబ పోషణ కష్టమైన సమగ్ర శిక్ష ఉద్యోగులు మినిమం పేస్కేల్ అమలు చేయలన్నారు. అదే విధంగా ముదిగొండలో సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఎంఈఓ రమణయ్యకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సమగ్ర ఉద్యోగులు నాగరోషిణి, ప్రవీణ్, రవి, సుమన్, శివాజీ, లత, శోభన్, హరిత, సాంబయ్య, రమేష్ పాల్గొన్నారు.



ముదిగొండ: ఎంఈఓకి సమ్మె నోటీస్ అందజేస్తున్న ఉద్యోగులు

వితరణలు వెల్లువ..

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఉన్న ఎస్టీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, రబ్బర్లు పెన్సిల్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, మరికంటి రాంగోపాల్, చింతోజు నాగేశ్వరరావు, ఏదునూతల బుచ్చి రామారావు, కౌన్సిలర్ దారెల్లి కోటయ్య తదితరులున్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

సత్తుపల్లి(కల్లూరు): కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, గణిత ప్రతిభా పాటవ పరీక్ష రాసిన పది విద్యార్థులకు ఖమ్మం ఎస్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వల్లపునేని శ్రావణకుమార్ మెటీరియల్ పంపిణీ చేశారు.

పది విద్యార్థులకు అల్పాహారం..

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అందించే అల్పాహారానికి బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాద్, నీరజ దంపతులు శుక్రవారం రూ.20వేలను హెచ్ఎం శ్రీదేవికి అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రమాదేవి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, ఎంపీఓ శాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.32వేలు..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి పర్సా రాము, మానస, మీనాక్షి, సింధూరి కుటుంబ సభ్యులు శుక్రవారం స్వామి పంచలోహ ఆభరణాలు, పాదాల కోసం రూ.32వేలను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, ఉబ్బల వెంకటేశ్వరరావు, రాగాల చంద్రారెడ్డి, సోమిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి..

సత్తుపల్లి(కల్లూరు): కల్లూరు పట్టణానికి చెందిన మోదుగు వెంకటేశ్వర్లు(టైసన్) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిత్రుడు సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ కార్యదర్శి, ఏబీసీ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎనోష్‌కుమార్.. టైసన్ కుటుంబాన్ని సందర్శించి శుక్రవారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఏబీసీ మీడియా జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్‌రాజు, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, జాన్‌పాటి రోజ్‌వేణు, తాళ్ళూరు సుమన్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం..

ఎర్రుపాలెం: పది పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు పోషకాలతో కూడిన మధ్యాహ్నం భోజనం అందించేదుకు పలువురు దాతలు శ్రీకారం చుట్టారు. మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పథకానికి శ్రీకారం చుట్టగా.. దానికి జూనియర్ లెక్చరర్ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షురాలు ప్రమీల, కళాశాల పిన్సిపాల్ రవికుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అదే విధంగా స్థానిక ఎన్ఆర్ఐ రూ.23 వేల విలువైన సౌండ్ సిస్టంను వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి, భరత్ కళాశాల డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వైరారూరల్: వైరా సబ్‌స్టేషన్, వైరాటౌన్–1 పరిధిలోని మధిర రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఫీడర్ మరమ్మతుల కారణంలో శనివారం ఉదయం 9:00 గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుందర్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ, వాణిజ్య ఇతర విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సత్తుపల్లి ఎస్సైగా కవిత

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఎస్సైగా టి.కవిత శుక్రవారం విధుల్లో చేరారు. ఈమె ఖమ్మం సీసీఆర్‌బిలో పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ అనిశెట్టి రఘు, సీఐ టి.కిరణ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఎమ్మెల్యే హామీతో షాదీఖానా నిర్మాణ పనులు

కల్లూరురూరల్: గత ప్రభుత్వం ముస్లిం సోదరులకు కల్లూరులో రూ.75లక్షలతో షాదీఖానా పనులను కాంట్రాక్టర్ ప్రారంభించారు. మధ్యలో నిధులు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే ఆపేశాడు. ఈ విషయాన్ని స్థానిక ముస్లింలు కలెక్టర్‌కు, ఎమ్మెల్యే రాగమయికి తెలుపడంతో వారు షాదీఖానాను పరిశీలించారు. దీంతో ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. శుక్రవారం మసీద్ కమిటీ ఆధ్వర్యంలో షాదీఖానాను జిల్లా కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు సందర్శించారు. కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అలీ, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి బాజీ తదితరులు పాల్గొన్నారు.

దళ కమాండర్ రమేష్‌ను విడుదల చేయాలి

కారేపల్లి/సత్తుపల్లిరూరల్: ఇల్లెందు ప్రాంతంలో అనారోగ్యంతో ఇంటి వద్ద ఉన్న అజ్ఞాత దళ కమాండర్ రమేష్‌ను పోలీసులు చుట్టుముట్టి అరెస్ట్ చేశారని, వెంటనే విడుదల చేయాలని సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎస్‌కె ఉమర్, మండల కార్యదర్శి వై.ప్రకాశ్ శుక్రవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కారేపల్లిలోని పేరుపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అతనికి ప్రాణహాని చేయకుండా భేషరతుగా విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గురవయ్య, కోటయ్య, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, మంగమ్మ, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



పెద్దమునగాల పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీఓ రోజారాణి

కొణిజర్ల: పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీఈఓ అయిత రోజారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దమునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. వంట షెడ్డు, పాత్రలు పరిశీలించారు. అనంతరం తల్లి దండ్రుల సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలను సందర్శించి ముసాయిదా ఓటరు జాబితా పోలింగ్ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేకాధికారి సురేష్, పాఠశాల హెచ్ఎం కృష్ణయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గురుకులాల్లో మెనూ పాటించాలని..

కారేపల్లి: గురుకులాల్లో మెనూ పాటించాలని పీడీఎస్‌యూ నాయకుడు శివనాయక్ అన్నారు. శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు నాయబ్ తహసీల్దార్ లక్ష్మీ, ఎంఈఓ జయరాజులకు వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ప్రవీణ్, నాగరాజు, పవన్, విగ్నేష్, ఉదయ కిరణ్ పాల్గొన్నారు.

'ప్రజాపాలన'లో భాగస్వాములు కావాలి

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని డిసెంబర్ 3వ తేదీన నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ చింతల వేణు కోరారు. విజయోత్సవాలలో భాగంగా వైరా రింగ్‌రోడ్డు నుంచి శాంతినగర్ వరకు 2కె రన్, వార్డ్ కౌన్సిలర్, కార్యాలయ సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు ఇతర నాయకులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు తనిఖీ

కల్లూరురూరల్: మండలంలో పండించిన ధాన్యం ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా జరగకుండా ఉండేందుకు దారుగాబంజరులో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. నిర్వాహకులు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం వెంకటరామారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రైతు పండుగ

కల్లూరురూరల్: కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు పండుగ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి పాల్గొని మాట్లాడుతూ.. ఏఎంసీ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన 72 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ముమ్మరంగా చేపట్టామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏఎంసీ ద్వారా ధాన్యం తడవకుండా పరదాలు(ప్లాస్టిక్ పట్టాలు) రైతులకు అందించారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ కాంటాలు, గాలి క్లీనర్ మిషన్లు సరఫరా చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి అజ్మీర పంతులు, సూపర్‌వైజర్ జగదీష్, డీఈఓ సాత్విక పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థినులతో పాఠశాల యాజమాన్యం

మధిర: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలోని నయబజార్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మహదేవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సీహెచ్ సాధు సమాధానం మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు ఒరుగు సంధ్యారాణి, బి.కీర్తి, మర్సకట్ల త్రివేణి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి మహదేవపురం పాఠశాలను ద్వితీయ స్థానంలో నిలిపారని తెలిపారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఏన్కూరు: కార్తీకమాసం సందర్భంగా స్థానిక శివాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి రుద్రాభిషేకం, నవగ్రహాది హోమములు, పూర్ణహుతి, నిరాజన మంత్రపుష్పములు తదితర ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు

బోనకల్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని సాయిబాబా కల్యాణ మండలంలో నిర్వహించిన ఆ సంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల సమస్యలు మాత్రం మారడం లేదని, విద్యార్థులకు నాన్యమైన విద్యను అందించేది ఉపాధ్యాయులేనన్నారు. ఈ సమస్యలపై సత్తుపల్లిలో డిసెంబర్ 14, 15తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గార్లపాటి చిన్న రంగారావు, గుగులోతు రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా నిర్మలాకుమారి, రంగారావు, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, సీహెచ్.కోటేశ్వరావు, రాణి, కోశాధికారిగా కోటయ్య, నరసింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు రాంబాబు, సద్దాబాబు, లక్ష్మణ్‌రావు, వినోద్, సక్రం తదితరులు పాల్గొన్నారు.